సన్న బియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం

- మంత్రి వెంకట్‌రెడ్డి

సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 1 : రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కనగల్ మండలం జీ.ఎడవల్లి గ్రామంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.4.63 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు సైతం అందరిలాగా సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకం తీసుకు వచ్చిందన్నారు. మండలంలో రూ.80 కోట్లతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల నెల 7న బక్కతాయి కుంట, నర్సింగ్‌బట్ల లిఫ్ట్ పనులను శంకుస్థాపన చేయనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తాసీల్దార్ పద్మ, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి. డీసీఓ పత్యానాయక్, పీఆర్ ఈఈ గిరిధర్, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ ఆదిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే సామేల్

చిత్తలూర్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, ఏప్రిల్ 1 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండలంలోని చిత్తలూర్ గ్రామంలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, తాసీల్దార్ యాదగిరి, నాయకులు కందాల సమరంరెడ్డి, వడ్లకొండ పరమేశ్, శ్రీరంగం, వేముల గోపి, గుత్తా రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల కోసమే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

బియ్యం పంపిణీని ప్రారంస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా, ఏప్రిల్ 1 : పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెట్టేందుకే ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని అంగడి బజారు రేషన్ దుకాణంలో తెల్లకార్డు దారులకు సన్నబియ్యం పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ పథకం ద్వారా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్ పడుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, తాసీల్దార్ రఘు, ఆర్ఐ నవీన్‌కుమార్, నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, పిల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని నారమ్మగూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ప్రారంభించారు. రైతులు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

12న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ

ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

కొండమల్లేపల్లి, ఏప్రిల్1 : భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను ఈ నెల 12న జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఆర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పెయిటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం మాట్లాడారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పేర్లను సంక్షేమ బోర్డులో నమోదు చేసుకునే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల బోగస్ కార్మికులకు కూడా లేబర్ కార్డు పొందుతున్నారని పేర్కొన్నారు. ఆన్‌లైన విధానం వల్ల కార్మికులకు వేలిముద్రలు పడక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనిని రద్దు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల అడ్డా వద్ద షెల్టర్ నిర్మించి తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు పి.ఇంద్రయ్య,

నాయకులు అమరవాది నగేశ్, పాల్వాయి యాదగిరి, బొడ్డుపల్లి భిక్షం, బూతరాజు సైదులు, ఎస్‌కే జావిద్, కొండమీద సైదులు, పొట్ట ప్రకాశ్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు 25 కేజీల బియ్యం ఇవ్వాలి

వ్యసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య

సమావేశంలో మాట్లాడుతున్న నారి అయిలయ్య

రామగిరి, ఏప్రిల్ 1: వ్యవసాయ కార్మికులకు నెలకు 25 కిలోల సన్నబియ్యం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య డిమాండ్ చేశారు. నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో మంగళవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించిందని, కానీ అవి సరిపోవని ఒక్కో వ్యక్తికి 25కిలోల చొప్పున అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి కార్మికులకు రెండు నెలల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడకుండా రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, నాయకులు దండెంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, ఉడుగుండ్ల రాములు, ఆర్ రవి, చింతపల్లి లూర్దు మారయ్య, సుకన్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE FAMILY COURT AT NALGONDA
GW OP No.9/2025
Between:
Sadia Shireen.... Petitioner
And
SBI General Insurance Co. Ltd. & another... Respondents
To whom so ever may concern
ఇందు మూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లైంట్ సాదియ షిరీన్ మరియు తన తోడబుట్టిన తమ్ముడు మాన్సూర్ అలీసరిబ్ ల యొక్క తల్లిదండ్రులు జాహెదా బేగం మరియు సాజీద్ అలీ R/o పానగల్ ఇద్దరూ చనిపోయారు. కనుక సాజీద్ అలీ మరణము ద్వారా మన్సూర్ అలీసరీబ్ నకు రావలసిన ఇన్సూరెన్స్ ప్రయోజనాలు తీసుకొనుటకై గార్డియన్‌గా వ్యవహరించుటకై పై దావా వేసినది. మన్సూర్ అలీసరీబ్ నకు గార్డియన్‌గా తన అక్క సాదియా షిరీన్ వ్యవహరించుటలో ఎవరికైన అభ్యంతరం కానీ, ఉత్సాహం కానీ ఉన్న వారు తేదీ:07-04-2025 నాడు న్యాయవాది ద్వారా లేదా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై తెలుపగలరు. లేనిచో ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి కోర్టువారు కేసు నిర్ణయించెదరు.
సం/-
యండి.నజీరుద్దీన్, న్యాయవాది
నల్లగొండ., సెల్: 7013047887

ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు : సీఐ

ఏఎస్ఐ గౌరీశంకర్‌ను సన్మానిస్తున్న రూరల్ సీఐ ప్రసాద్

మిర్యాలగూడ రూరల్,ఏప్రిల్1 : ఉద్యోగులు నిబద్ధతతో పని చేస్తే గుర్తింపు లభిస్తుందని మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ అన్నారు. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గౌరీ శంకర్ బదిలీపై వెళ్తుండడంతో తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ సైదులు, హెడ్ కానిస్టేబుల్ జానకి రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల విక్రయం ఆపే వరకు పోరాటం

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, బీఆర్ఎస్వీ నాయకులు
- హెచ్‌సీయూకు వెళ్తున్న నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కట్టంగూర్ : సీపీఎం నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 1: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆపేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, బీఆర్ఎస్వీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హెచ్‌సీయూకు వెళ్తున్న ఆయా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌సీయూలో 400 ఎకరాల భూమిని వేలం వేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడకు చెందిన ఎస్ఎఫ్ఐ నాయకులను వన్‌టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్, నాయకులు రఘు, ఆనంద్, రవి, జగన్, న్యూమన్, బిస్మిల్లా ఉన్నారు.

నల్లగొండ సిటీ : పలువురు డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులను కనగల్ మండల పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ మహ్మద్ అక్రమ్, ఎస్ఎఫ్ఐ కనగల్ మండల కార్యదర్శి హరిచందన్, నాయకులు బొంత నర్సింహ, మహ్మద్ సైహద్ ఉన్నారు.

నకిరేకల్ : సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

కట్టంగూర్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం యూనివర్సిటీ ఎదుట జరిగే ధర్నాకు వెళ్తున్న సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఎస్ఎఫ్ఐ డివిజన్ సెక్రటరీ ముసుగు రవీందర్, నాయకులు ముపుకు మారయ్య, పూదోటి నరహరి, ఎల్లయ్య, రమేశ్ ఉన్నారు.

నార్కట్‌పల్లి : సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్నను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

శాలిగౌరారం : సీపీఎం మండల కార్యదర్శి చెలకాని మల్లయ్య, పాచరేలే కల్లూరి లింగయ్య, మక్క బుచ్చిరాములు, బట్ట రామచంద్రు, బల్లెం లక్ష్మయ్య, వెంకన్నను పోలీసులు అరెస్ట్ చేశారు.

కేతేపల్లి : సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, పార్టీ నాయకులు చింతపల్లి లూర్థుమారయ్య, వంగూరి వెంకన్నను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

హాలియా : సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీనును పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

మర్రిగూడ : హెచ్‌సీయూకు వెళ్తున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేశ్, సీపీఐ నాయకుడు కోన్‌రెడ్డి గిరిని పోలీసులు అరెస్ట్ చేశారు.

మునుగోడు : సీపీఎం నాయకులను పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు సాగర్ల మల్లేశ్, మిర్యాల భరత్‌కుమార్, యాసరాని శ్రీను, రాజేశ్ ఉన్నారు.

వేములపల్లి : సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

దామరచర్ల : హెచ్‌సీయూకు వెళ్తున్న సీపీఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్, సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్, నాయకుడు ఎస్. పాపానాయక్‌ను వాడపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

తిప్పర్తి : సీపీఎం నాయకులను పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు భీమగాని గణేశ్, పోకల శశిధర్ ఉన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్

చందంపేట(దేవరకొండ) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మంగళవారం హెచ్‌సీయూ వెళ్తున్న బీఆర్ఎస్వీ నాయకులను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ హెచ్‌సీయూ భూములను అమ్ముకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నదని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ పోరాడుతుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు పాత్లావత్ లక్ష్మణ్, నాయకులు పొట్ట మధు, ఎస్‌కే. జమీర్‌బాబా, రాకేశ్ పాల్గొన్నారు.

దామరచర్ల : సీపీఎం నాయకులను అరెస్టు చేసిన వాడపల్లి పోలీసులు

చిట్యాల : సీపీఎం నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లకు దరఖాస్తులు

రామగిరి, ఏప్రిల్1: నల్లగొండలోని కేంద్రీయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 2 నుంచి 9వ తరగతి వరకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ల కోసం ఈ నెల 11వ తేదీ వరకు 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పాఠశాలలో ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 10వ, 12వ తరగతిలో మిగిలిన సీట్లకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే అడ్మిషన్లకు అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ttps://www. nalgonda. kvs. gov.inను సంప్రదించాలని కోరారు.

తాగునీరు వృథా

నల్లా నుంచి వృథాగా పోతున్న నీరు

నిడమనూరు, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నల్లాల నుంచి తాగు నీరు వృథాగా పోతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నల్లాలకు ఆన్‌ఆఫ్‌లు ఏర్పాటు చేయడం లేదు. దాంతో నల్లా వదిలిన సందర్భాల్లో నీరు నిరంతరంగా ప్రవహిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు నల్లాల నుంచి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రారంభం

నిడమనూరు, ఏప్రిల్ 1 : మండలంలోని బంకాపురం గ్రామంలో అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని మంగళవారం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి ప్రారంభించారు. ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది 60 రోజుల పాటు మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్లు ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, రాయపాటి పేరయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్, చిరుమామిళ్ల శ్రీనివాస్ రావు, యాదగిరి, గుండా లింగయ్య, వెంకటేశ్వరరావు, రామయ్య, సత్యనారాయణ, మల్లిఖార్జున్, రాంబాబు పాల్గొన్నారు.

నారీశక్తి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నారీశక్తి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ పండితుడు కేవీ శర్మ పాల్గొని మహిళలు ఇంటి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి నారీశక్తి సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వరి కోత యంత్రం డ్రైవర్ మృతి

కట్టంగూర్, ఏప్రిల్ 1 : వరి కోత యంత్రానికి విద్యుత్ వైర్లు తగలడంతో డ్రైవర్ మృతి చెందిన ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన యువకుడు వరికోత మిషన్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కట్టంగూర్ గ్రామ శివారులోని రైతు పొలంలో వరి కోత నిర్వహిస్తుండగా పైనుంచి వేలాడుతున్న వైరుకు యంత్రం తగలడంతో గమనించిన డ్రైవర్ వెంటనే కిందికి దిగే క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి పూర్తి వివరాలు తెలియరాలేదు. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందజేదని ఎస్ఐ రవీందర్ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

మునుగోడు, మార్చి 1: మండల కేంద్రంలో అశ్వసేన యూత్, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ దోటి నారాయణ, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ను కలిసిన నల్లగొండ ఇంపాక్ట్ యాంటీ నార్కొటిక్స్ బృందం సభ్యులు

నీలగిరి, ఏప్రిల్1 : పోలీస్ శాఖ ద్వారా జిల్లాలో డ్రగ్స్ నిరోధానికి అన్ని పాఠశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ఇంపాక్ట్ నుంచి శిక్షణ పొందిన వారు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో ద్వారా హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో టీఓటీ అవేర్నెస్ శిక్షణ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన నల్లగొండ ఇంపాక్ట్ నార్కొటిక్ బృందం సభ్యులు మంగళవారం ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లోకి వెళ్లకుండా వారిని చైతన్యం చేయాలని సూచించారు. ఎస్పీని కలిసిన వారిలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు నూనె సుదర్శన్, సభ్యులు లొడంగి గోవర్ధన్, గూడూరు అంజిరెడ్డి,

కోట్ల సాయికిరణ్, నారాయణ, కవిత, కోట సరిత ఉన్నారు.

సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి : తాసీల్దార్

మర్రిగూడలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న తాసీల్దార్ శ్రీనివాసులు

మర్రిగూడ, ఏప్రిల్ 1 : రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ బక్క శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో తెలుపు కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్, ఆర్ఐ పాండురంగారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్, నాయకులు పాశం సురేందర్‌రెడ్డి, పాల్వాయి అనిల్‌రెడ్డి, రామదాసు శ్రీనివాస్, వెంకటంపేట బాలయ్య, వెన్నమనేని రవీందర్‌రావు పాల్గొన్నారు.

నిడమనూరులో..

నిడమనూరు : మండలంలోని పార్వతీపురం, ముకుందాపురం, గుంటిపల్లి గ్రామాల్లో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ నాయకుడు యడవల్లి వల్లభ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, మంజుల శ్రీనివాస్, షేక్ అక్బర్, రూపని కృష్ణ పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న లారీ అసోసియేషన్ సభ్యులు

చిట్యాల, ఏప్రిల్ 1 : మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ గుమ్మి చరణ్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విఘ్నేశ్వర లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం చరణ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అసోసియేషన్ తరఫున రూ.83,600 విరాళంగా అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపల్ల మోహన్‌రెడ్డి, సభ్యులు స్వామి, అంతటి నరేశ్, పాలెం శంకరయ్య, అంజయ్య, లింగయ్య, శేఖర్, రవి, వెంకట్‌రెడ్డి, బాతరాజు ధనుంజయ పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ కాల్వలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 1 : ఏఎమ్మార్పీ కాల్వలో పడి గల్లంతైన వ్యక్తి మృదేహం మంగళవారం లభించింది. గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిపల్లి గ్రామానికి చెందిన వట్టెపు అంజయ్య (35) సింగరాజులపల్లి సమీపంలోని ఏఎమ్మార్పీ ప్రధానకాల్వలో సోమవారం సాయంత్రం స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. పోలీసులు వెతికినా రాత్రి వరకు అతడి అచూకీ లభించలేదు. మంగళవారం కాల్వకు నీటి విడుదలను నిలిపివేసి వెతకడంతో కాల్వలో మృతదేహం లభించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తూ నేడు ఆందోళన : సీపీఎం

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 1 : హెచ్‌సీయూ విద్యార్థులపై, ఎస్ఎఫ్ఐ విద్యార్థి, సీపీఎం నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీయూ భూముల రక్షణకై పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా జిల్లా వ్యాప్తంగా నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజా పోరాటాలు, నాయకులపై నిర్బంధం పెరిగిందని విమర్శించారు. ప్రభుత్వ మనుగడ కోసం సర్కార్ భూములను విక్రయించుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల హెచ్‌సీయూ భూమి అమ్మకాన్ని వెంటనే విరమించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ నేడు సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

నేడు మిర్యాల ఆలయ భూములు వేలం

నూతనకల్, ఏప్రిల్ 1 : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గల సీతారామచంద్రస్వామి ఆలయ భూములు 2025-26 సంవత్సరానికి గానూ నేడు దేవాలయ ఆవరణలో వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ కుశలయ్య తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలయ భూములు 102 ఎకరాలు ఒక ఏడాదికి కౌలు చేసుకునేందుకు వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అదుపు తప్పి ఎమ్మెల్యే కాన్వాయ్ వాహనం పల్టీ

- సిబ్బందికి స్వల్ప గాయాలు

పల్టీ కొట్టడంతో దెబ్బతిన్న ఎమ్మెల్యే కాన్వాయ్ వాహనం

గుర్రంపోడ్, ఏప్రిల్ 1: మండలంలో చేపూరు క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం మధ్యాహ్నం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి కాన్వాయ్ వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది. మండలకేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని తిరిగి హాలియాకు వెళ్తున్న క్రమంలో చేపూరు క్రాస్ రోడ్డుకు సమీపంలో రోడ్డుపైకి వచ్చిన గొర్రెను తప్పించే క్రమంలో స్కార్పియో వాహనం రోడ్డు ప్రక్కనున్న కేబుల్ లైన్ గుంతలోకి దూసుకెళ్లి పక్కనున్న ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి పల్టీ కొట్టింది. ఆ సమయంలో వాహనంలోని బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ఉన్న డ్రైవర్, గన్‌మెన్, ఫొటోగ్రాఫర్‌తో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది క్షేమంగా బయట పడ్డారు. డ్రైవర్‌తో పాటు, వ్యక్తిగత సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. వాహనం ముందు భాగం దెబ్బతిన్నది.

ప్రైవేటు బస్సు ఢీకొని కొడుకు మృతి, తండ్రికి తీవ్రగాయాలు

సాయి దేవాన్ష్ (ఫైల్)

కేతేపల్లి, ఏప్రిల్ 1 : బైక్‌ను వెనుక నుంచి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బాలుడు మృతి చెందాడు. తండ్రికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివతేజ తెలిపిన వివరాల ప్రకారం.. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ అనుముల ప్రవీణ్ తన కుమారుడు అనుముల సాయి దేవాన్ష్(6)తో కలిసి గ్యాస్ సిలిండర్ తీసుకువచ్చేందుకు బైక్‌పై కేతేపల్లికి బయల్దేరాడు. కేతేపల్లి శివారులోకి రాగానే వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ప్రసన్న ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొట్టింది. దాంతో కింద పడి తండ్రీ కొడుకులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సాయిదేవాన్ష్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాలుడు అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. బాలుడి తల్లి అనుముల పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

- ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి

ఓగోడు పీహెచ్‌సీ ఆవరణను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

నకిరేకల్, ఏప్రిల్ 1 : విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి అన్నారు. నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని ఓగోడు గ్రామంలో నిర్వహిస్తున్న వారం రోజుల ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వలంటీర్లు ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణను శుభ్రం చేశారు. క్యాంపులో భాగంగా బుధవారం స్థానిక హైస్కూల్ ఆవరణలో హెల్త్‌క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె. హరిత, స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింహ, అధ్యాపకులు పాల్గొన్నారు.